ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.02.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్త హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఈరోజు రాజస్థాన్ లోని అజ్మీర్ లో ప్రారంభిస్తారు.

2. ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ఈరోజు నుంచి రెండు రోజులపాటు కేరళంలో పర్యటిస్తారు.

3. అడవులు, నిర్మానుష్య ప్రాంతాలలో నిర్మించే అక్రమ కట్టడాలపై జీరో టోలరెన్స్ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

4. ఐసీసీ T20 ప్రపంచ కప్ క్రికెట్లో భాగంగా నిన్న కొలంబోలో జరిగిన సూపర్ 8 గ్రూప్ 2 మ్యాచ్ లో ఇంగ్లాండ్, న్యూజిలాండ్ పై విజయం సాధించింది.

---------------------------

**PM-HPV VACCINE**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్త హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఈరోజు రాజస్థాన్ లోని అజ్మీర్ లో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భాశయ క్యాన్సర్ ను నివారించేందుకు దేశవ్యాప్తంగా 14 ఏళ్ల వయసున్న బాలికలకు HPV టీకాను వేస్తారు. దేశ ప్రజారోగ్య ప్రయాణంలో ఇదొక నిర్ణయాత్మక ముందడుగు. స్వస్థ నారి దార్శనికతను సాకారం చేస్తూ, మహిళల ఆరోగ్య సంరక్షణలో నివారణ, రక్షణ, సమానత్వాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిర్ణయం చాటి చెబుతోంది. ఈ కార్యక్రమం

ద్వారా ప్రతి ఏటా సుమారు 1.15 కోట్లమంది 14 ఏళ్ల వయసున్న బాలికలకు టీకాలు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నిర్దేశించిన ఆరోగ్య కేంద్రాలలో ఈ టీకాలను పూర్తి ఉచితంగా అందజేస్తారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, సబ్ డిస్ట్రిక్ట్, జిల్లా ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, ఆసుపత్రులలో వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతుంది.

**NSD**

--------------------------

**IMA-PM LETTER**

దేశవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా HPV టీకాను వేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భారత వైద్య సంఘం ప్రశంసించింది. గర్భాశయ క్యాన్సర్ ను నివారించడంలో, దేశవ్యాప్తంగా కోట్లాది మంది మహిళల ఆరోగ్యం, ప్రాణాలకు కాపాడడంలో ఈ కార్యక్రమం దోహదపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాసిన లేఖలో IMA పేర్కొంది. దేశవ్యాప్తంగా ఉన్న 1800 పైగా స్థానిక శాఖలతో ఈ గొప్ప జాతీయ లక్ష్యానికి కు తాము పూర్తి మద్దతునిస్తామని IMA స్పష్టం చేసింది.

**NSD**

--------------------------

**PM GUJARAT VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మధ్యాహ్నం గుజరాత్ లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా, సనంద్ లో మైక్రాన్ సెమీ కండక్టర్ టెక్నాలజీ నిర్మించిన సెమీ కండక్టర్ అత్యాధునిక అసెంబ్లీ టెస్ట్ అండ్ ప్యాకేజింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఈ కేంద్రం ప్రారంభంతో దేశీయంగా తయారైన మొదటి సెమీ కండక్టర్ మెమొరీ మాడ్యూల్స్ వాణిజ్యపరమైన ఉత్పత్తి, రవాణా అధికారికంగా మొదలవుతుంది. దేశ సాంకేతిక రంగంలో ఇది ఒక చారిత్రాత్మక మార్పుకు నాంది పలకనుంది. మొత్తం 22 వేల 500 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులతో, ఇండియా సెమీ కండక్టర్ మిషన్ కింద ఆమోదం పొందిన మొదటి ప్రాజెక్టు ఇదే కావడం

విశేషం.ఈ కార్యక్రమంలో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా పాల్గొంటారు.

**NSD**

-------------------------

**PM-PUDUCHERRY TAMIL NADU**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు తమిళనాడు, పుదుచ్చేరిలలో పర్యటిస్తారు. రాజస్థాన్, గుజరాత్ లలో పర్యటన అనంతరం ప్రధానమంత్రి ఈ రాత్రికి చెన్నైకి చేరుకుంటారు. రేపు ఉదయం పుదుచ్చేరిలో 2 వేల 700 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసి, జాతికి అంకితం చేస్తారు. అనంతరం ప్రధానమంత్రి మధురైలో 4వేల 400 కోట్ల రూపాయలకు పైగా విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేస్తారు. తమిళనాడులో ప్రసార సేవలను మరింత బలోపేతం చేసేందుకు కుంభకోణం, ఈర్కాడు, వీలూర్ లలో 3 కొత్త ఆకాశవాణి FM రిలే ట్రాన్స్మిటర్లను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు.

**NSD**

-------------------------

**VP-KERALAM VISIT**

ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ఈరోజు నుంచి రెండు రోజులపాటు కేరళంలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా, ఈరోజు చంగనాశేరిలోని సెయింట్ బర్చ్ మన్స్ కళాశాల శతాబ్ది వేడుకల ముగింపు సభలో పాల్గొంటారు. రేపు త్రిస్సూర్ లోని దేవమాత CMI పబ్లిక్ స్కూల్ లో చేతన గానాశ్రమానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం తిరువనంతపురంలోని సెయింట్ స్టీఫెన్స్ హైస్కూల్ శతాబ్ది వేడుకలలో ఉపరాష్ట్రపతి పాల్గొంటారు.

**NSD**

-------------------------

**HM-MEETING BIHAR**

బీహార్ లోని ఇండోనేపాల్ సరిహద్దు వెంబడి ఉన్న జిల్లాలలో భద్రతాపరమైన అంశాలను సమీక్షించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిన్న ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పటిష్టమైన సరిహద్దు నిర్వహణ అవసరమని, అక్రమ కార్యకలాపాలపై నిఘాను పెంచాలని మంత్రి తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ కట్టడాలు, అక్రమ వలసలు, నకిలీ భారత కరెన్సీ నోట్లు, ఆక్రమణలు, అనధికార ఆర్థిక లావాదేవీల వంటి సమస్యలను పరిష్కరించేందుకు వివిధ సంస్థల మధ్య సమన్వయం ఉండాలని పేర్కొన్నారు. అడవులు, నిర్మానుష్య ప్రాంతాలలో నిర్మించే అక్రమ కట్టడాలపై జీరో టోలరెన్స్ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని, ఆక్రమణలను తక్షణమే తొలగించాలని మంత్రి ఆదేశించారు.

**NSD**

-------------------------

**ఇంటర్ సెట్**

తెలంగాణలో ఈ రోజు జరుగుతున్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం English Paper II పరీక్షకు ఈరోజు Set :-C ప్రశ్నాపత్రం ఎంపిక చేశారు. విద్యార్థులు గమనించగలరు.

**NSD**

-------------------------

## GOYAL-CONCLAVES

భారత్-అమెరికా తాత్కాలిక వాణిజ్య ఒప్పందంలో దేశ వ్యవసాయ, MSME రంగాల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతగా ఇచ్చినట్లు వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ చెప్పారు. రైతులు, పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, మత్స్యకారులు, MSME, చేనేత రంగాలతో సహా శ్రమశక్తితో కూడిన రంగాలకు సంబంధించిన అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు.

**BYTE - PIYUSH GOYAL**

**NSD**

-------------------------

**TELANGANA-GI ON WHEELS**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిన్న 'GI ఆన్ వీల్స్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. TGSRTC బస్సుల ద్వారా రాష్ట్రంలో భౌగోళిక గుర్తింపు పొందిన హస్త కళలను ప్రదర్శించే ఈ కార్యక్రమం దేశంలోనే మొదటిది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించాల్సిన, ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... జిఐ ట్యాగ్ ఉత్పత్తులను ప్రోత్సహించడం, కళాకారులకు మద్దతునివ్వడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. బస్సులపై ప్రధానంగా 6 జిఐ ట్యాగ్ పొందిన హస్త కళలను ప్రదర్శిస్తున్నారు. వీటిలో పోచంపల్లి ఇక్కత్, వరంగల్ తివాచీలు, కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట చీరలు, చేర్యాల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ ఉన్నాయి.

**NSD**

-------------------------

**ICC T20 WORLD CUP**

ఐసీసీ t20 ప్రపంచ కప్ క్రికెట్లో భాగంగా నిన్న కొలంబోలోని R ప్రేమదాస స్టేడియంలో జరిగిన సూపర్ 8 గ్రూప్ 2 మ్యాచ్లో ఇంగ్లాండ్ జట్టు న్యూజిలాండ్ పై 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 159 పరుగులు చేసింది. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లాండ్ 19.3 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ కు చెందిన టామ్ బాంటన్ 33 పరుగులు చేయగా, విల్ జాక్స్ 32 పరుగులు చేశారు. న్యూజిలాండ్ కు చెందిన రచిన్ రవీంద్ర 3 వికెట్లు పడగొట్టారు.

ఈరోజు పల్లకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే సూపర్ 8 గ్రూప్ 2 మ్యాచ్లో పాకిస్తాన్-శ్రీలంక జట్లు తలపడతాయి. మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

-------------------------

**GLOBAL TECH TEXTILE CONCLAVE**

కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ హర్యానా బివానిలోని 'టెక్నికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్స్ టైల్స్ అండ్ సైన్సెస్' లో ఈరోజు నుంచి రెండు రోజుల పాటు గ్లోబల్ టెక్-టెక్స్ టైల్ కాన్క్లేవ్ (ప్రపంచ సాంకేతికత జౌళి సమావేశాన్ని) ను నిర్వహించనుంది. జాతీయ టెక్నికల్ టెక్స్ టైల్ మిషన్ కింద నిర్వహించే ఈ సమావేశం భవన నిర్మాణం, విమానాలు, విండ్ టర్బైన్ లు, బుల్లెట్ రైళ్లలో వినియోగించే కంపోసిట్ పదార్థాలతో తయారుచేసే వస్త్రాలను దేశంలో ఉత్పత్తి చేయడం, ఎగుమతుల ప్రోత్సాహంపై దృష్టి సారించింది. టెక్నికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్స్ టైల్స్ అండ్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ BK బెహరా మాట్లాడుతూ... ఈ అంతర్జాతీయ సదస్సులో జపాన్, జర్మనీ, చెక్ పబ్లిక్, ఉక్రెయిన్, గ్రీసు దేశాలకు చెందిన జౌళి రంగ శాస్త్రవేత్తలతో పాటు, 50 మందికి పైగా జాతీయ, అంతర్జాతీయ నిపుణులు పాల్గొంటారని పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**CBI – HIGH COURT**

ఢిల్లీ మద్యం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, పార్టీ నేత మనీష్ సిసోడియా సహా పలువురిని నిర్దోషులుగా విడుదల చేయడాన్ని సవాలు చేస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కె కవితతో సహా ఈ కేసులోని 23 మంది నిందితులను ట్రయల్ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ట్రయల్ కోర్టు తన ఉత్తర్వులో దర్యాప్తులోని అనేక ముఖ్యమైన అంశాలను విస్మరించిందని, ఆ విషయాలను తగినంతగా పరిగణించలేదని సిబిఐ పేర్కొంది.

**NSD**

-------------------------

**SHUKLA :: AARTI MP-I 28.02.2026**
**REV. PM-GUJARAT VISIT**

Prime Minister Narendra Modi will also visit Gujarat this afternoon. During his visit, Mr Modi will inaugurate Micron Technology's state-of-the-art Semiconductor Assembly, Test and Packaging (ATMP) facility in Sanand. This landmark event marks the official commencement of commercial production and shipment of the first Made-in-India semiconductor memory modules. Union Minister of Electronics and IT Ashwini Vaishnaw will also be present on the occasion. We have a report from our correspondent:

**V/C- APARNA KHUNT**

***The inauguration of Micron's Sanand facility today marks a transformative leap for India's technology ecosystem. With a total investment of over ₹22,500 crore, the project represents the first proposal approved under the India Semiconductor Mission. This project, which saw its ground-breaking just in September 2023, is now ready to convert advanced DRAM and NAND wafers into finished products for markets worldwide. A key highlight of this facility is its nearly 500,000 square feet of cleanroom space, ranking it among the largest raised-floor cleanrooms in the world. By commencing commercial shipments of the first indigenous memory modules, India is taking a decisive step toward self-reliance in the semiconductor sector. Aparna Khunt /Akashvani News /Ahmedabad***

**APARNA KHUNT/AHMEDABAD/MAIL/0530**

**BS EP-1 27/02/2026**
**PM-PUDUCHERRY TAMIL NADU**

Prime Minister Narendra Modi will visit Tamil Nadu and Puducherry on Sunday. After his visit to Rajasthan and Gujarat, the Prime Minister will reach Chennai tomorrow night.

On Sunday morning, Mr Modi will inaugurate, dedicate to the Nation and lay the foundation stone of various development projects worth over

two thousand 700 crore rupees in Puducherry. He will also address the gathering on the occasion. Thereafter, the Prime Minister will travel to Madurai. He will inaugurate, dedicate to the nation and lay the foundation stone of infrastructure projects worth over four thousand 400 crore rupees. To further strengthen broadcasting services in Tamil Nadu, Prime Minister will inaugurate three new Akashvani FM relay transmitters at Kumbakonam, Yercaud and Vellore. These transmitters will expand regional coverage, ensure uninterrupted FM broadcasting and enhance access to public broadcasting services across multiple districts of the State. He will also address the gathering on the occasion. Mr Modi is also scheduled perform darshan and pooja at Arulmigu Subramaniyaswamy Temple, Tirupparankundram in Madurai.

**<><>ANUPAM/1915**

**SHUKLA** **MP-I**
**28.02.2026**

**PM-HPV VACCINE**

Prime Minister Narendra Modi will launch the nationwide Human Papillomavirus (HPV) Vaccination Programme for girls aged 14 years from Ajmer in Rajasthan today. The nationwide roll-out marks a decisive move in country's public health journey and fulfills the government’s commitment to advancing the vision of Swastha Nari, ensuring prevention, protection and equity at the core of women’s healthcare. The programme will target approximately 1.15 crore girls aged 14 years every year across all States and Union Territories. The vaccine will be provided free of cost at designated government health facilities. Vaccination will be conducted at Ayushman Arogya Mandirs, Community Health Centres, Sub-District and District Hospitals as well as Government Medical Colleges and Hospitals.

Vaccination will be voluntary and informed consent from parents or guardians will be obtained prior to administration. Cervical cancer remains the second most common cancer among women in the country, with over 1 lakh 20 thousand new cases and nearly 80 thousand deaths annually as per the GLOBOCAN 2022 data. Scientific evidence establishes that almost all cases of Cervical cancer are caused by persistent infection with high-risk types of Human Papillomavirus (HPV), particularly types 16 and 18 which account for more than 80 percent of cervical cancer cases in India. Despite

being largely preventable through vaccination and early screening, cervical cancer continues to impose a heavy burden on families and the healthcare system. The nationwide HPV vaccination programme directly addresses this challenge by preventing HPV infection before it can progress to cancer. More form our correspondent:

**[VC- ANAND IN DUBBING]**

***India's national programme will use a quadrivalent HPV vaccine - Gardasil. HPV vaccines are among the most extensively studied vaccines globally with more than 500 million doses administered worldwide since 2006. Scientific evidence demonstrates almost 100 percent effectiveness in preventing cervical cancer caused by vaccine-covered HPV types. With this launch, India will join over 160 countries that have introduced HPV vaccination into their immunization schedules. The special campaign will run in mission mode over a three-month period, during which eligible girls can receive the vaccine daily at designated facilities. Thereafter, the vaccine will continue to be available on routine immunization days.The nationwide HPV vaccination programme reflects delivery-oriented governance where scientific evidence, policy commitment and implementation readiness converge to produce measurable public health impact. Anand Kumar, Akashvani News, Delhi.***

**CB/ANAND/0415**

**SHUKLA MP-I**
**28.02.2026**

**IMA-PM LETTER**

Indian Medical Association (IMA) has hailed the central government's decision to provide free HPV vaccination for adolescent girls aged 14 years across India. In a letter to Prime Minister Narendra Modi, IMA said that this initiative will contribute to the prevention of cervical cancer, safeguarding the health and lives of millions of women in India. It added that with more than 18 hundred local branches nationwide, IMA stands fully committed to supporting this noble National mission.

**CB/ANAND/PRIYA/0350**

**SHUKLA MP-II**
**28.02.2026**
**ICC T20 WORLD CUP**

In the ICC Men's T20 World Cup, England defeated New Zealand by 4 wickets in a Super 8 group 2 match at R. Premadasa Stadium in Colombo last night. Chasing a target of 160 runs set by New Zealand, England scored 161 for 6 in 19.3 overs. For England, Tom Banton was the top scorer with 33 runs while Will Jacks remained unbeaten with 32 runs. For New Zealand, Rachin Ravindra scalped 3 wickets.

Earlier, opting to bat first, New Zealand scored 159 runs losing seven wickets in stipulated 20 overs. Glenn Phillips made 39 runs off 28 balls and Tim Seifert scored 35 runs. For England, Adil Rashid, Will Jacks and Rehan Ahmed took 2 wickets each. Will Jacks was adjudged The Player of The Match.

Today, in a Super 8 group 2 match, Pakistan will face Sri Lanka at the Pallekele International Cricket Stadium, Pallekele. The match will begin at 7 pm local time.

Last night, India defeated Zimbabwe by 72 runs in a crucial Super Eight match in Chennai.

India will next face West Indies in their last Super Eight clash tomorrow at the iconic Eden Gardens in Kolkata. The result of this match will decide India's fate in the tournament.

Semifinals of the T20 World Cup are scheduled on 4th and 5th March while the final will be played on 8th of March.

**CB/NET/0400**

**SHUKLA MP-I 28.02.2026**
**HM-MEETING BIHAR**

Union Home Minister Amit Shah chaired a high-level review meeting yesterday to assess security-related issues concerning the bordering districts along the Indo-Nepal border in Bihar. According to sources, the meeting underscored the need for strengthened border management and enhanced vigilance against illegal activities. The meeting also emphasised coordinated inter-agency action to address concerns such as illegal constructions near border areas, illegal migration, Fake Indian Currency

Notes, encroachment and unauthorized financial flows. The Home Minister directed strict enforcement of a zero-tolerance policy against illegal constructions, particularly in forest and uninhabited areas, and ordered the immediate removal of encroachments identified on No Man's Land. Sources further added that following the completion of the SIR, all reported death cases will be thoroughly verified through due process. A door-to-door survey will also be undertaken to verify individuals reported as migrated but absent during verification, while ensuring that no genuine voter is erroneously deleted. District Magistrates have been assigned enhanced responsibility to ensure legal and financial compliance by all banks, including cooperative banks, within their jurisdictions. All banks have been directed to follow compliances issued by RBI including reporting of cash transactions of high value and PAN linkage with bank accounts. The Chief Secretary will review compliance, particularly concerning cooperative banks.

CB/**PRIYA/ANAND/0340**

**BS::NT EP-I 27.02.2026**

**GLOBAL TECH TEXTILE CONCLAVE**

Ministry of Textiles will organize a two-day Global Tech-Textile Conclave from tomorrow to 1st of next month at the Technical Institute of Textiles and Sciences in Bhiwani, Haryana. Organized under the National Technology Textile Mission, the conference aims to promote the Indian production and export of textiles made from composite materials used in building construction, aircraft, wind turbines, and bullet trains.

Director of the Technical Institute of Textiles and Sciences Dr. BK Behera said that this international conference will be attended by textile industry scientists from six countries, including Japan, Germany, the Czech Republic, Ukraine, and Greece, and over 50 national and international experts.

**<><><>**

**ASHWANI KUMAR SHARMA/CHANDIGARH/MAIL/1958**

**SHUKLA MP-I 28.02.2026**

**CBI-EXCISE CASE**

The Central Bureau of Investigation (CBI) has moved Delhi High Court challenging the acquittal of Aam Aadmi Party national convener Arvind Kejriwal, party leader Manish Sisodia and others in the corruption case related to the Delhi liquor policy case. The move comes hours after the trial court passed the order.

The trial court acquitted all the 23 accused persons in the case, including Arvind Kejriwal, Manish Sisodia and K Kavitha. The CBI has said that the trial court in its order has ignored several important aspects of the investigation and the material has not been considered adequately. The excise policy was framed by the Delhi Government in 2021, which was later withdrawn after allegations of irregularities in implementation. Lieutenant-Governor Vinay Kumar Saxena had ordered a probe by the Central Bureau of Investigation into the policy.

**CB/GAURAV/LIVELAW/NET/0421**

**SHUKLA MP-I 28.02.2026**

**VP-KERALAM VISIT**

Vice-President C P Radhakrishnan will be on a two-day visit to Keralam beginning today. On the first of his visit, the Vice-President will grace the Valedictory Function of the Centenary Celebrations of St. Berchmans College, Changanassery. Tomorrow, Mr Radhakrishnan will lay the foundation stone of Chetana Gaanaashram at Devamatha CMI Public School in Thrissur. He will also join the Centenary Celebrations of St. Stephen’s High School in Thiruvananthapuram.

**CB/PRIYA/0345**

**SKS:MS NP-I**

**27.02.2026**

**TELANGANA-GI ON WHEELS**

Telangana Governor Jishnu Dev Varma launched the 'GI on Wheels' initiative, the first of its kind in India showcasing the state's Geographical Indication (GI)-tagged handicrafts on TGSRTC buses. Addressing the

gathering at the venue, Governor stressed on the importance of preserving and promoting Telangana's cultural heritage. State Transport Minister Ponnam Prabhakar highlighted the government's commitment to supporting artisans and promoting GI-tagged products. The program aims to promote Telangana's cultural heritage and provide a platform for artisans to showcase their skills. The buses feature six prominent GI-tagged handicrafts, including Pochampalli Ikat, Warangal Carpets, Karimnagar Silver Filigree, Narayanpet Chairs, Cheriyal Scroll Paintings, and Nirmal Paintings. The initiative is a collaborative effort between the Telangana government, TGSRTC, and Jawaharlal Nehru Architecture and Fine Arts University (JNFAU). The designs on the buses were created by JNFAU students. The program was attended by TGSRTC Vice Chairman and Managing Director Nagi Reddy, Hyderabad District Collector Hari Chandana Dasari, and other officials.<>

**MAHESH SRINIVASA/HYDERABAD/MAIL/2332 HRS**